క్లుప్తంగా

సైబర్ నేరాలపై జాగ్రత్త



ఖిలా వరంగల్: ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ మల్లయ్య సూచించారు. ఈమేరకు వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతికను ఉపయోగించి నమ్మించి మోసం చేసే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. సైబర్ నేరానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

1930 నంబర్‌కు ఫోన్ చేయండి

మడికొండ: సైబర్ నేరస్తుల బారిన పడితే ప్రజలు 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని మడికొండ ఎస్‌హెచ్‌ఓ పులాల కిషన్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్, లింక్‌లకు స్పందించవద్దని అన్నారు.

వరంగల్ తూర్పుపై సమీక్ష



వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై మంత్రి కొండా సురేఖ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్సీ సమీక్షించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శనివారం జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశానికి నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో తూర్పు నాయకులు గోపాల నవీన్‌రాజు, మహ్మద్ అయూబ్, మీసాల ప్రకాష్, కొత్తపల్లి శ్రీను, మడిపల్లి కృష్ణ, తోట నవీన్, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

చర్మకారుల రాష్ట్ర నాయకుడిగా కొత్తూరి యాకేందర్

దేశాయిపేట: తెలంగాణ ట్యానరీ – లెదర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, తెలంగాణ చర్మకారుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్‌గా కొత్తూరి యాకేందర్ నియామకమయ్యారు. ఈమేరకు తెలంగాణ చర్మకారుల జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆరెపల్లి రాజేందర్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రాజమౌళి, తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ కన్వీనర్ కుసపాటి శ్రీనివాస్ శనివారం ప్రకటించారు.

ఓయూ నుంచి రాజుకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: హనుమకొండకు చెందిన మాచర్ల రాజుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. రీవాల్యుయేషన్ ఆఫ్ లైమ్ స్టోన్ రిసోర్స్ ఇన్ పల్నాడ్ బేసిస్ పార్ట్స్ ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ యూజింగ్ రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా యూనివర్సిటీలో జియాలజీ విభాగంలో పరిశోధకుడు మాచర్ల రాజుకు ఓయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. జియాలజీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ నర్సింగరావు పర్యవేక్షణలో రాజు తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

మెట్టుగుట్టపై సంకటహర చతుర్థి పూజలు



మడికొండ: సంకటహర చతుర్థిని పురస్కరించుకుని మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంపై ఉన్న విజయగణపతి ఆలయంలో శనివారం సాయంత్రం పంచామృతాభిషేకాలు, గరికలతో విశేష అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పరశురాం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ మంత్రోచ్ఛరణల మధ్య గరికలతో వైభవంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి శేషుభారతి, శివాలయం చైర్మన్ పైడిపాల రఘుచందర్, ధర్మకర్తలు బైరి రాజుగౌడ్, రొడ్డ దయాకర్, దండిగం శ్రీనివాస్, వస్కుల ఉమ, బోగి కేదారి, జ్ఞానేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

శ్వేతార్కుడికి విభూదితో అభిషేకం



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో సంకటహర చతుర్థి పూజలను అర్చకులు శనివారం జరిపించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు 108 కిలోల విభూదితో అభిషేకం నిర్వహించారు. గోదావరి జలాలతో అభిషేకం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నపూర్ణ భవనంలో అన్నదానం చేశారు.

హనుమకొండ బీఆర్‌ఎస్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న వినయ్‌భాస్కర్, నాయకులు



బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నగరవ్యాప్తంగా శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వరాష్ట్ర సాధనకు తన జీవితాన్ని ధారపోసిన త్యాగి లక్ష్మణ్ బాపూజీ అని పలువురు కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



శివనగర్‌లోని పద్మశాలి కల్యాణ మండపంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



కాశిబుగ్గ ఓసిటీ జంక్షన్‌లో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



హంటర్‌రోడ్డులోని బీసీ నేత హాస్టల్‌లో..



హసన్‌పర్తి: ముచ్చర్లలో..



వరంగల్ కొత్తవాడ జంక్షన్‌లో..

బాధిత మహిళలకు అండగా సఖి



కాజీపేట అర్బన్: మాట్లాడుతున్న హైమావతి



హన్మకొండ: మాట్లాడుతున్న వినీల

కాజీపేట అర్బన్: బాధిత మహిళలు, బాలికలకు సఖి వన్‌స్టాప్ సెంటర్ అండగా ఉంటూ సేవలందిస్తోందని సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హైమావతి తెలిపారు. సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీలో సఖి వన్ స్టాప్ సెంటర్‌లో ఆధ్వర్యంలో సఖి సేవలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలందిస్తోందని తెలిపారు. బాధిత మహిళలకు కౌన్సెలింగ్, వైద్య, న్యాయ, పోలీస్, తాత్కాలిక వసతి సేవలందిస్తున్నట్లు వివరించారు. తక్షణ రక్షణకు 181, 0870 – 2452112, 73829 83088 నంబర్లలో సంప్రదించాలని కోరారు. లీగల్ కౌన్సెలర్ శ్రీదేవి, కేస్ వర్కర్లు హరిత, వినీల, సునీత పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

హన్మకొండ: చట్టాలపై మహిళలు అవగాహన కలిగిఉండాలని సఖి వన్ స్టాప్ సెంటర్ కేసు వర్కర్లు వినీల, హరిత సూచించారు. హనుమకొండ భవానినగర్ కమ్యూనిటీ హాల్, శివాని జూనియర్ కళాశాలలో సఖి సెంటర్‌పై శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణకు సఖి సెంటర్ అండగా ఉంటోందని వివరించారు. బాధితులకు ఉచిత కౌన్సెలింగ్, వైద్య, పోలీస్, న్యాయ సహాయంతో పాటు తాత్కాలిక వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గృహహింస, లైంగిక వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, అత్యాచారాలకు గురైన వారికి రక్షణ, సహాయం అందించేందుకు సఖి సెంటర్ 24 గంటల పాటు పని చేస్తోందని చెప్పారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు



హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం పెగడపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని సందర్భంగా ఇండీజీనియస్ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాఠశాలలో శనివారం వైజానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఎగ్జిబిట్లను ఎంపిక చేసి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు విజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా సైన్స్ సెంటర్ ప్రతినిధులు రాజయ్య, రాము నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులను అరికట్టాలి



వరంగల్ చౌరస్తా: పని ప్రదేశాల్లో మహిళలపై హింస, లైంగిక వేధింపులు అధికమవుతున్నాయని, వాటిని అరికట్టాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. వ్యాపార, వాణిజ్య దుకాణ సముదాయాల్లో పనిచేస్తున్న మహిళా కార్మికుల సమస్యలపై వరంగల్ పాత బీటుబజారులో సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలను చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ, సరిత, అనసూయ, పద్మ, స్వర్ణలత, పల్లవి, సుజాత, అపర్ణ, రమాదేవి, సుధారాణి పాల్గొన్నారు.

బీసీ కులగణన మహార్యాలీని విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

కేయూ క్యాంపస్: హైదరాబాద్‌లో సుందరయ్య పార్కు నుంచి ఇందిరా పార్కు వరకు ఈనెల 25న నిర్వహించనున్న బీసీ కులగణన మార్చ్ మహార్యాలీని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కేయూ ఇన్‌చార్జ్ ఆరెగంటి నాగరాజు పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలోని మొదటి గేట్ వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీ కులగణన మార్చ్ మహార్యాలీ కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేపట్టి, 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి నరేష్‌గౌడ్, బాధ్యులు విష్ణు, తిరుపతి, శ్రవణ్, శ్రీకాంత్, రాజ్‌కుమార్, నగేష్, రమేష్, అభిరామ్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

వరంగల్ చౌరస్తా: తెలంగాణ విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వరంగల్ మేదరివాడలోని సంఘం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని మహాత్మాగాంధీ అనుచరుడిగా పేరొందిన, కులమతాలకు అతీతంగా పొట్టి శ్రీరాములు అనేక ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. ఈనెల 23న వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నాగేంద్రబాబు, ఇమ్మడి శ్యామ్ బాబు, అక్కినపల్లి రాజ్‌కుమార్, అల్లాడి వీరభద్రయ్య, పాల మురళీధర్, పల్లా పరమేశ్వర్, దాచేపల్లి సీతారాం, యాద గణేష్, పుల్లూరు రఘుబాబు, అయిత రాజేంద్రప్రసాద్, మిత్తింటి సురేందర్, శ్రీధర్, పబ్బతి సత్యనారాయణ పాల్గొన్నారు.



శ్రీరాములకు నివాళులర్పిస్తున్న నాయకులు

పింగిళి కళాశాలలో హిందీ భాషా దినోత్సవం



మాట్లాడుతున్న కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ సంజీవ్

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి మహిళా కళాశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ సంజీవ్ మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు ఎంతగానో దోహదపడిందని గుర్తుచేశారు. 1949, సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో అధికార భాషగా హిందీని గుర్తిస్తూ పొందుపర్చారని పేర్కొన్నారు. అప్పటి నుంచి హిందీ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, అధ్యాపకులు మధు, రాజేశ్వరి, లక్ష్మికాంతం, రామరత్నమాల, సునీత, అనితాకుమారి, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

రామ్‌నగర్ బన్నీ చిత్రాన్ని ఆదరించండి

నయీంనగర్: బుల్లితెర నటుడు ప్రభాకర్ తనయుడు చంద్రహాస్ హీరోగా పరిచయం అవుతున్న రామ్‌నగర్ బన్నీ చిత్రాన్ని వరంగల్ ప్రేక్షకులు ఆదరించాలని బుల్లితెర నటుడు ప్రభాకర్, చిత్ర యూనిట్ సభ్యులు కోరారు. ఈమేరకు హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో రామ్‌నగర్ బన్నీ చిత్ర యూనిట్ శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో హీరో చంద్రహాస్ మాట్లాడారు. అమ్మానాన్నల పేరు నిలబెట్టేలా కష్టపడుతానని చెప్పారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. వచ్చే నెలలో విడుదల చేస్తామని, సినిమా వసూళ్లలో పదిశాతం వరద బాధితుల సహాయార్థం రెండు తెలుగు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు ఇస్తామని వివరించారు. కార్యక్రమంలో చిత్ర యూనిట్ కథనాయికలు విస్మయిశ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర, దర్శకుడు శ్రీనివాస్ మహత్, నిర్మాతలు మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పాడకండ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సినీహీరో చంద్రహాస్

సంక్షిప్తంగా

వ్యవసాయ కళాశాలలో డ్రగ్స్‌పై వర్క్‌షాప్

వరంగల్: వరంగల్ ఆరెపల్లిలోని వరంగల్ వ్యవసాయ కళాశాలలో డ్రగ్స్‌పై శనివారం అవగాహన, వర్క్‌షాప్ నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే పరిణామాలపై షార్ట్‌ఫిల్మ్ ప్రదర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా నార్కోటిక్స్ డిపార్ట్‌మెంట్ డీఎస్పీ కె.సైదులు మాట్లాడుతూ డ్రగ్స్ రకాలు, వినియోగం వల్ల జరిగే దుష్పరిణామాలు, వాటిని నిరోధించేందుకు ఉన్న చట్టాలను వివరించారు. ఎస్సై రాజు, డాక్టర్ జి.రవిచంద్ర (సైకియాట్రిస్ట్), ఏడీ బలరాం, డాక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనకు ప్రజల ఆదరణ

దేశాయిపేట: కేంద్రంలోని ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ పాలనకు ప్రజలు నుంచి మంచి ఆదరణ వస్తోందని పార్టీ వరంగల్ తూర్పు సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ బేతి సుభాష్‌రెడ్డి తెలిపారు. విశేష్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కొత్తవాడలో పార్టీ నేత ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తాబేటి వెంకట్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్, నాయకులు ఎర్రగోళ్ల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్ వీర్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనాథ్ పాల్గొన్నారు.

46వ డివిజన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు

మడికొండ: 46వ డివిజన్ మడికొండలోని 91వ పోలింగ్ బూత్‌లో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యదర్శి పొనగోటి పాపారావు మాట్లాడుతూ ప్రతిపోలింగ్ బూత్‌లో కనీసం 300 సభ్యత్వాలను చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్, పొనగోటి వెంకట్‌రావు, 46, 64వ డివిజన్ అధ్యక్షుడు పిట్టల రమేష్, దువ్వ నవీన్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: ఈనెల 15 నుంచి అక్టోబర్ 23వ తేదీ వరకు జరుగుతున్న పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది వాల్‌పోస్టర్లను కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుర్గం సారయ్య మాట్లాడుతూ ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బాషబోయిన వేణురాజ్, యూనివర్సిటీ నాయకులు అనిల్, రాజు, విక్రమ్, శ్యామ్, నవీన్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కాజీపేట: కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, వాహన లైసెన్స్ లేని కేసుల పరిష్కారానికి రెండవ అదనపు న్యాయస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్‌ను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ సీఐ నాగబాబు సూచించారు. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 28వ తేదీ వరకు లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వివరించారు.

కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఖిలా వరంగల్: భవన నిర్మాణ కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ సంఘం రాష్ట్ర నేత ఆరెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు ఖిలా వరంగల్ మండల తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాపు, కుమారస్వామి, రమేష్, మల్లేశం, నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దుస్సకుంటలో గుర్రపుడెక్క తొలగింపు

కాశిబుగ్గ: 19వ డివిజన్ కాశిబుగ్గ కోటిలింగాల గుడి రోడ్డు వెంటగల దుస్సకుంట (బతుకమ్మ చెరువు)లో గుర్రపుడెక్క తొలగింపు పనులను శనివారం చేపట్టారు. చెరువును కొంతమంది కబ్జా చేశారంటూ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు దృష్టికి స్థానికులు ఇటీవల తీసుకెళ్లారు. దాంతో ఈనెల 5న చెరువును మురళి పరిశీలించారు. చెరువు హద్దులు గుర్తించి, ఆక్రమణలను తొలగించి, గుర్రపు డెక్క తీసివేయాలని అధికారులను ఆయన సూచించారు. దాంతో అధికారులు రంగంలోకి దిగారు.

రైలు దిగుతుండగా ప్రమాదం

హసన్‌పర్తి: రైలు దిగుతుండగా ఓ ప్రయాణికుడు జారిపడి గాయపడిన సంఘటన ఎల్లాపురం రైల్వే స్టేషన్‌లో శనివారం జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొమురం భీం జిల్లా బెజ్జూరుకు చెందిన కొల్లంపాక శశిధర్ శనివారం ఆసిఫాబాద్‌లో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ ఎక్కాడు. ఎల్లాపురం రైల్వే స్టేషన్ వద్ద రైలు వేగం తగ్గడంతో దిగడానికి యత్నించగా కాలుజారి కిందపడ్డాడు. దాంతో శశిధర్ తలకు బలమైన గాయం కాగా, 108 సిబ్బంది ప్రకాష్, నాగరాజు ప్రథమ చికిత్స చేసి ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కాజీపేట: డీజిల్ కాలనీలో ఎండీ.ఖాసీం మృతి చెందారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో సందెల విజయ్ కుమార్, సత్యవరం మధుకర్, పసునూరి మనోహర్, రబ్బాని, సమోదర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎమ్మెల్యే సోదరుడి మృతి

ఖిలా వరంగల్: వరంగల్ పెరకవాడకు చెందిన తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోదరుడు నన్నపునేని రవికుమార్ (55) శనివారం అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్లి రవి, వేల్పుగొండ సువర్ణ, మార్కెట్ మాజీ చైర్మన్ టి.రమేష్‌బాబు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ పరామర్శించారు.

మత్స్యకారులకు వృత్తి రక్షణ కల్పించాలి

న్యూశాయంపేట: మత్స్యకారులకు వృత్తికి రక్షణ కల్పించాలని తెలంగాణ మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ సూచించారు. ఈనెల 25న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరగనున్న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు వాల్‌పోస్టర్లను హనుమకొండ రాంనగర్‌లోని కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిమ్మల విజేందర్, ఉపాధ్యక్షులు దుర్గయ్య, పి.రవి, సదానందం, కవిత పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

ఖిలా వరంగల్: రూ.31,150 విలువగల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. ఖిలా వరంగల్ జంక్షన్‌లో టీస్టాల్ డబ్బాలో దాచిపెట్టిన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని నిందితుడు బిట్ల వెంకన్న, శివనగర్ చెందిన పొగాకు ఉత్పత్తుల వ్యాపారి వేమిశెట్టి విశ్వనాథంపై కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

నర్సంపేట రూరల్ : విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని డీఆర్‌డీఓ ఎంఎంబీసీ డిజైన్ సెంటర్ డిప్యూటీ జనరల్ మేనేజర్, హెడ్ డాక్టర్ సందీప్ చతుర్వేది అన్నారు. బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్సంగ్–2024 ఏఈఈఈ వరంగల్ జోన్ కాంగ్రెస్ శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై 5జీ, కాంపౌండ్ సెమీ కండక్టర్ టెక్నాలజీస్ అంశంపై విద్యార్థులకు వివరించారు.

విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యం



మడికొండ: సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు



ఖిలా వరంగల్: మాట్లాడుతున్న కార్పొరేటర్ పద్మ

మడికొండ: విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉంటేనే చదువు అలవడుతుందని, తద్వారా ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని మడికొండ జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం సంధ్యారాణి తెలిపారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో హెచ్‌ఎం మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ఖిలా వరంగల్: ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతోందని కార్పొరేటర్ పోశాల పద్మ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్మన్ మండల పరశురాములు తెలిపారు. వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శారదబాయి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు.



విద్యారణ్యపురి: విద్యార్థులకు బూట్లు, గ్లాస్‌లు, ప్లేట్లు అందజేస్తున్న దాత కొమురవెళ్లి ముక్తీశ్వర్

క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలి

విద్యారణ్యపురి: తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా ప్రతిరోజు పాఠశాలకు పంపాలని హనుమకొండలోని సమ్మయ్యనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రాజ్ కుమార్ కోరారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



కాశిబుగ్గ: తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు



కాజీపేట రూరల్: రైల్వే డివిజనల్ ఇంజనీరింగ్ సెంటర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కాశిబుగ్గ: పరిసరాల పరిశుభ్రత ప్రతీఒక్కరి బాధ్యత అని శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గండె శ్రావణ్‌కుమార్ గుర్తుచేశారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది శనివారం అవగాహన కల్పించారు. 35వ డివిజన్ శానిటరీ జవాన్ ప్రేమ్, అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కాశిబుగ్గ: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఏడీఈఎన్ ఎన్.సతీష్‌కుమార్ సూచించారు. స్వచ్ఛత హీ సేవ –2024 కార్యక్రమంలో భాగంగా వరంగల్ రైల్వే గూడ్స్ షెడ్డు ప్రాంతంలో రైల్వే అధికారులు, సిబ్బంది శనివారం మొక్కలు నాటారు. వరంగల్ రైల్వే స్టేషన్ మేనేజర్ బాలరాజు, హెల్త్ ఇన్‌స్పెక్టర్ మధు, ఐఓడబ్ల్యూ శ్రీనివాస్, శివాంజనేయులు, ఆర్పీఎఫ్ సిబ్బంది వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కేయూలో స్వచ్ఛత హీ సేవ

కేయూ క్యాంపస్: కేయూ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని క్యాంపస్‌లోని జువాలజీ, బాటనీ విభాగాల్లో శనివారం నిర్వహించారు. కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, సైన్స్ విభాగం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాజీపేట జంక్షన్‌లో..

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. రైల్వే చిల్డ్రన్స్‌పార్కులో రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్ సీనియర్ డీఈఈ ప్రశాంత్‌కృష్ణసాయి ఆధ్వర్యంలో పలు మొక్కలు నాటారు. రైల్వే డివిజనల్ ఇంజనీరింగ్ సెంటర్ కార్యాలయంలో రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఆర్‌పీఎఫ్ సీఐ సంజీవరావు, ఎస్ఎస్ఈ వర్క్స్ విజయ్, సూపర్‌వైజర్లు పాల్గొని మొక్కలు నాటారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

విద్యారణ్యపురి / హన్మకొండ చౌరస్తా: పలు సమస్యలు పరిష్కరించాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఈ మేరకు హనుమకొండలోని విద్యారణ్యపురి, గోపాలపురం ప్రాంతం ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి ఆధ్వర్యంలో హనుమకొండలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలని పేర్కొన్నారు. వయోవృద్ధులకు ఎంజీఎంలో ప్రత్యేకంగా ఒక వార్డును ఏర్పాటు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తేరాల యుగేందర్, సంయుక్త కార్యదర్శి మార్క రవీందర్ గౌడ్, బాధ్యుడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ బాధ్యులు